


తెలుగు దిన పత్రిక

# ప్రజా జ్యోతి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

ఖమ్మం

శనివారం 11-5-2024

పేజీలు :8

## స్వీప్ కార్యాచరణలో భాగంగా ఓటరు చైతన్యం కొరకు బైక్ ర్యాలీ

ఖమ్మం ప్రతినిధి మే 10 ప్రజా జ్యోతి: ఓటుహక్కు వున్న ప్రతిఒక్కరు తమ ఓటుహక్కును ఈ నెల 13న వినియోగించుకోవాలని ఖమ్మం లోకసభ నియోజకవర్గ ఎన్నికల సాధారణ పరిశీలకులు డా. సంజయ్ జి కోల్టే అన్నారు. శుక్రవారం ఖమ్మం లోకసభ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, వ్యయ పరిశీలకులు అరుణ్ ప్రసాత్ కృష్ణసామి, శంకర నంద్ మిశ్రా లతో కలిసి స్వీప్ కార్యాచరణ లో భాగంగా ఓటరు చైతన్యం కొరకు ఐడిఓసి లోని వివిధ శాఖల అధికారులు, సిబ్బందితో చేపట్టిన బైక్ ర్యాలీని నూతన కలెక్టరేట్ వద్ద జెండా ఊపి ప్రారంభించారు. బైక్ ర్యాలీలో రిటర్నింగ్ అధికారి తో పాటు, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, జిల్లా స్వీప్ నోడల్ అధికారి, జిల్లా ఉపాధికల్పన అధికారి శ్రీరామ్, జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొని, శ్రీ శ్రీ సర్కిల్, జెడ్పి సర్కిల్ గుండా ప్రధాన రహదారి వెంట కొనసాగి, పెవిలియన్ గ్రౌండ్ వద్ద ముగిసింది. దారిపొడవునా ప్రజాస్వామ్యం, ఓటు ప్రాముఖ్యత తెలుపుతూ సాగిన ర్యాలీలో జెడ్పి సెంటర్ వద్ద యువత దేశభక్తి గేయాలకు చేసిన నృత్యాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. ర్యాలీ ముగింపు సందర్భంగా పెవిలియన్ గ్రౌండ్ వద్ద రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ నెల 13న పోలింగ్

మిగతా 5లో

# రైతుబిడ్డ నామా ని పార్లమెంట్ కి పంపిద్దాం

**ఎంపీ వద్దిరాజు రవిచంద్ర దగాకోరు ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం**

**మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య**

**బాకీపడ్డ కాంగ్రెస్ ని నిలదీయండి**

**ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు**



**కల్లూరు మే10(ప్రజా జ్యోతి):** లోకసభలో తెలంగాణ ప్రజల గొంతుక వినిపించాలంటే ఖమ్మం జిల్లా రైతుబిడ్డ నామ నాగేశ్వరరావుకి మీ పవిత్రమైన ఓటును కారు గుర్తుపై వేసి అత్యంత మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఎవరో వస్తారని ఏదో చేస్తారని మాయమాటలు పలికే కాంగ్రెస్ వాళ్ళ మాటలు నమ్మొద్దని గత 24 సంవత్సరాలుగా మీ మధ్యనే ఉంటూ మీ అందరి ఆదరణతో పార్లమెంటులో గళమెత్తిన ఏకైక గొంతుక నామ మాత్రమేనని అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలో అంబేద్కర్ మెయిన్ సెంటర్ నందు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు రోడ్డు షోకు బ్రహ్మరథం పట్టారు.నామా గెలుపుకై ప్రతి ఒక్క కార్యకర్త గడపగడపకు వెళ్లి ఓటును అడుగుతున్నారని ఇంతటి అభిమానాన్ని అందించి ఖమ్మం జిల్లా బిడ్డగా అత్యధిక భారీ మెజార్టీతో గెలిపించాలని తాపత్రయ పడుతున్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీ ల పేరుతో తెలంగాణ రాష్ట్ర ప్రజలను మోసం చేసి భారీ మోసాలకు పాల్పడిందని ఆరు గ్యారెంటీలలో రైతులకు, మహిళలకు,నిరుద్యోగులకు, పెన్షన్ దారులకు ఏ ఒక్కరికి ఇచ్చిన హామీ నేటికీ నిలబెట్టుకోలేకపోయిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే ఉన్నదని అన్నారు.కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కళ్యాణ లక్ష్మి పేరుతో తెలంగాణ ఆడబిడ్డలందరికీ అండగా నిలబడి కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ తో పెద్దన్నయ్యగా పేరొందిన నాయకుడని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో చేపట్టిన అభివృద్ధి పథకాలను భారతదేశ చరిత్రలోనే ఏ రాష్ట్రం అమలుచేయలేదని అన్నారు.రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ, మహిళలకు 2500

మిగతా 5లో

## బీసీలకు పెద్దపీట వేసింది బిజెపి మాత్రమే

**▫ కాంగ్రెస్ గెలిస్తే ఉపయోగం లేదు ▫ బిజెపి ఓబీసీ మోర్చా సదస్సులో నేతలు**



ఖమ్మం మే 10 ప్రజా జ్యోతి. దేశంలో బీసీలకు న్యాయం చేసింది ఏదైనా పార్టీ ఉందంటే అది బిజెపి మాత్రమేనని పలువురు వ్యక్తులు తెలిపారు. ఏకంగా బీసీని ప్రధాన మంత్రి చేసిందన్నారు. అంతేగాక ముఖ్యమంత్రి కూడా చేస్తామని ప్రకటించిందన్నారు. బీజేపీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు విజయాన్ని కాంక్షిస్తూ శుక్రవారం ఖమ్మం నగరంలో జిల్లా ఓ.బి.సి.

మిగతా 2లో

## ఖమ్మం కు సాగర్ జలాలు విడుదల



**ఖమ్మం ప్రతినిధి మే 10 ప్రజా జ్యోతి:** జిల్లాలో నీటి ఎద్దడి నివారణకు రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారి ఆదేశాల మేరకు అధికార యంత్రాంగం చర్యలు తీసుకుంది. నీటి సమస్యను పరిష్కరించేందుకు గాను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారి ఆదేశాల మేరకు శుక్రవారం జిల్లా నీటి పారుదల శాఖాధికారులు పాలేరు జలాశయం నుంచి నీటిని విడుదల చేశారు. పాలేరు జలాశయం నుంచి దానవాయిగూడెం చెక్‌డ్యాంకు నీరు వస్తున్న క్రమంలో భూగర్భజలాలు పెరిగి నీటి సమస్య తలెత్తకుండా ఉండనున్నది. మంత్రి ఆదేశంతో... జిల్లాలో నీటి సమస్య తలెత్తకుండా ఉండాలనే ఉద్దేశ్యంతో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారు అధికార యంత్రాంగంకు ఆదేశాలు జారీ చేశారు. దీంతో అధికార యంత్రాంగం నీటి పరిష్కారంపై దృష్టి సారించారు. ఈ నీరు విడుదల మూలంగా భూగర్భజలాలు పెరిగి బోర్లు, బావులకు నీరు చేరనున్నది. ఈక్రమంలో ఖమ్మం నియోజకవర్గంకు నీటి సమస్య తలెత్తకుండా ఉండే అవకాశం ఉంది.


# మాదిగ జాతిని బిజెపికి తాకట్టు పెట్టడాన్ని వ్యతిరేకిస్తున్నాం

- జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ కోట రాంబాబు
- బిజెపి నీ ప్రోత్సహిస్తే మనువాదాన్ని ప్రోత్సహించినట్లే
- మనువాదంతో ఎస్సీ బీసీ మైనార్టీలకు పొంచి ఉన్న ప్రమాదం
- బిజెపి తెలంగాణాని మరో మణిపూర్ చేస్తుంది
- మాదిగ జాతి యావత్తు రఘురామరెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలి



**మధిర మే 10 ప్రజా జ్యోతి :** దేశంలో రాష్ట్రంలో బిజెపిని ప్రోత్సహిస్తే మనమే మనువాదాన్ని ప్రోత్సహించినట్లు అవుతుందని దీనిని గమనించి మాదిగ జాతి యావత్తు కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రామసహాయం రఘురామిరెడ్డి కి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని శుక్రవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు ఏర్పాటుచేసిన పత్రిక విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు డాక్టర్ కోటా రాంబాబు పేర్కొన్నారు ఈ సందర్భంగా పలువురు మాదిగ సామాజిక వర్గ నాయకులతో కలిసి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మాత్రమే మాదిగ జాతిని అభివృద్ధిని చేసింది అని కాంగ్రెసే భవిష్యత్తులో మాటకు కట్టుబడి పనిచేసేది అని. బిజెపి కల్లబొల్లి కబుర్లకు మాదిగ జాతి పెద్దన్నలు మోడీ దగ్గర కులాన్ని తాకట్టు పెట్టారని ఈ విషయాన్ని పూర్తిగా వ్యతిరేకిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఇప్పటివరకు దళితులకు సేవ చేసిన పార్టీ కాంగ్రెస్సేనని ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను తీసుకొచ్చి వారి అభివృద్ధికి తోడ్పడుతుంతో పాటుగా అనేక సంక్షేమాలను కాంగ్రెస్ హయాంలో జరిగాయి అని తెలియజేశారు. ఏ బి సి డి వర్గీకరణ కు అనుకూలం అంటూ కమిటీల పేరుతో కాలయాపన చేసింది బిజెపి అని. కామధేను లాంటి కాంగ్రెస్ పార్టీని వదిలేసి మనం సింహం లాంటి బిజెపి పార్టీ జూలు పట్టుకొని ప్రయాణిస్తే అది మనకే ప్రమాదమని మాదిగ జాతి బిడ్డలు ఆలోచించుకోవాలని వారు అన్నారు. మాదిగ జాతిలో ఉన్న క్రిస్టియన్లకు మోడీ ప్రభుత్వం వ్యతిరేకమని హిందుత్వం పేరుతో ఆనాడు దళితులను దేవాలయ ప్రవేశాన్ని నిషేధించిన మనువాదాన్ని మరల తీసుకొచ్చేందుకు మోడీ ప్రయత్నిస్తున్నారని.. లౌకిక వాదానికి మోడీ విధానాలే వ్యతిరేకమని, మూడోసారి కేంద్రంలో బిజెపి పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తే భవిష్యత్తులో ఎవరూ కూడా లౌకికవాదులనే వారు ఉండరని, రాజ్యాంగబద్ధంగా నడుస్తున్న ప్రజాస్వామ్యాన్ని వ్యతిరేకిస్తున్న మోడీ ప్రభుత్వం భవిష్యత్తులో రాజ్యాంగాన్ని మార్చేందుకు ప్రయత్నిస్తుందని దీని ద్వారా దళితులతో పాటు ముస్లిం మైనారిటీ వివిధ వర్గాల ప్రజల హక్కులను హరించకపోయే ప్రమాదం ఎంతైనా ఉందని డాక్టర్ కోటా రాంబాబు అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో యర్రగుంట రమేష్, మాజీ సర్పంచ్ లు కోట రామారావు, కొంగల ప్రసాద్, కటుకూరి శ్యామలరావు, బొబ్బిల్లపాటి బాబురావు, కోట దేవిడ్, పగిడిపల్లి దేవిడ్, పుట్టా పుల్లారావు, గుడిపాటి ఆనందరావు, మేకల రమేష్, చిలకా రాజేంద్ర, గుండ్ల రత్నబాబు, వేంపాటి ప్రభాకర్, ఇర్మియా, బొల్లెపోగు సత్యానందం, ఏసుపోగు విజయ్, గట్టిగుండే రవి, గద్దల కిరణ్, రెడపంగి యేసు, దుబ్బాసి బుజ్జి, గద్దల వెంకటేశ్వర్లు, కొమ్ము జీవానందం, గద్దల యశోద, ఊటుకూరి బాలకృష్ణ, చిలకా శివ, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.....

# పేద కళాకారుడికి డా. నాగబత్తిని రవి ఆర్థిక సహాయం



**ఖమ్మం మే 10 ప్రజాజ్యోతి:** ఇటీవల ప్రమాదవశాత్తు కాలుకు దెబ్బ తగిలి ఆర్థిక ఇబ్బందిలో ఉన్న ప్రజా కళాకారుడు సాదు ఇజ్జగిరికి కళాసారధి డా నాగబత్తిని రవి తనవంతు గా రు 10000/- రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. డా.నాగబత్తిని రవి గారి తరుపున బోగా గిరి, మిమిక్రి కళాకారుడు సుధాకర్,అజయ్ ముగ్గురు కలసి ఇజ్జగిరి కి సహాయం అందజేశారు. ఏ కళాకారుడు ఇబ్బంది లో ఉన్న నేను ఉన్నాను అంటూ ఆర్థికంగా సహాయం చేసి కష్టాలు తీరుస్తున్న నాగబత్తిని రవి గారిని పలువురు కళాకారులు, కళా సంస్థలు అభినందనలు తెలియజేస్తున్నారు.

# బీసీలకు పెద్దపీట వేసింది బిజెపి మాత్రమే

(మొదటిపేజీ తరువాయి)



మోర్చా ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ అభ్యర్థి వినోద్ రావు మాట్లాడారు. పదేళ్ల నుంచి అభివృద్ధి లేదని అందుకే బీజేపీ ఖమ్మంపై దృష్టి పెట్టిందన్నారు. అందుకే పార్టీ అగ్రనేతలు కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్, పార్టీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా, కాకతీయ వంశ 22 వ వారసుడు మహారాజా కమలచంద్ర భంజ్ దేవ్ కాకతీయ, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఇక్కడ ప్రచారానికి వచ్చారని తెలిపారు. కాశ్మీర్ ఇతర సమస్యలన్ని ఒక్కొక్కటి పరిష్కరించుకుంటూ సాగుతున్నారని చెప్పారు. 400 సీట్లతో ప్రధానమంత్రి మోడీ ప్రభుత్వం ఏర్పడుతుంది అందులో ఖమ్మం కూడా ఉండాలన్నారు. ఖమ్మం, సత్తుపల్లి, అశ్వరావుపేట, మధిర తదితర నియోజకవర్గ కేంద్రాల్లో పెద్ద హాస్పిటల్ కావాలి అక్కడి నుంచి మొబైల్ వైద్యం గ్రామాలో అందుబాటులో ఉండాలన్నారు. గడచిన ఎంపీల కృషితో పట్టణాలకు గర్వకారణమైన పరిశ్రమలు కొత్తవి రాలేదని, ఉన్నవి మూతపడుతున్నాయన్నారు . ప్రగతిలో దేశం ముందుకు వెళ్తుంది ఎంపీలు పట్టించుకోకపోవడంతో ఖమ్మం అభివృద్ధి ముందుకు సాగలేదన్నారు. ఎంపీలుగా గెలిచిన కాంగ్రెస్, బిఆర్ఎస్ ఎంపీలు వారి ఆస్తులు, కుటుంబ రాజకీయాలు చేశారని ఆరోపించారు. యద రాజ తథా ప్రజ చందంగా ఆయా పార్టీ నేతల వ్యవహారం ఉందని విమర్శించారు. ఒక ఛాయ్ వాలా ప్రధానమంత్రి అయ్యారని అన్నారు. నేను ఇటీవల రాజకీయాలకు వచ్చానని మా కుటుంబ%శీ% మరెవరు రాజకీయాల్లో లేరన్నారు. ఈ గడ్డ బిడ్డగా నీకు సమస్యలు తెలుస్తాయి ఇక్కడ టికెట్ ఇచ్చి పోటీ చేయమని మోడీ చెప్పారని వివరించారు. నా వ్యాపార సంస్థల బాధ్యతలు తప్పుకొని ఇక్కడ ఖమ్మం పార్లమెంట్ పరిధిలో సేవ చేసేందుకు వచ్చానని తెలిపారు. ప్రతి అసెంబ్లీ కేంద్రంలో ఆఫీస్ ఏర్పాటు చేసి అందుబాటులో ఉంటానని పేర్కొన్నారు. ఈ సమావేశంలోన్ఓ బి సి ప్రెసిడెంట్ వీరు గౌడ్, రాష్ట్ర నాయకులు దేవకి వాసుదేవరావు, మాధవ్, అంజయ్య, డాక్టర్ పాపారావు, కార్పొరేటర్ దొంగల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారులి

# యర్రబోయినపల్లిలో కాంగ్రెస్ ప్రచారం

**కల్లూరు మే10(ప్రజా జ్యోతి):** సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి ఆదేశాల మేరకు ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాంరెడ్డి గెలుపును కాంక్షిస్తూ మండలంలోని యర్రబోయినపల్లి గ్రామంలో కాంగ్రెస్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారంటీల హామీతో అధికారంలోకి వచ్చి ఇచ్చిన మాట ప్రకారం 6 గ్యారంటీలలో ఐదు గ్యారంటీలు పూర్తి చేసిందని వివరించారు.ఆగస్టు 15వ తారీఖున ఆరవ గ్యారెంటీ రెండు లక్షల రుణమాఫీ చేస్తానని సీఎం రేవంత్ రెడ్డి చెప్పినట్లు ఓటర్లకు అర్థమయ్యే రీతిలో వివరించారు.200 కు ఫ్రీ కరెంటు,500 కే గ్యాస్ సిలిండర్,మహిళలకు ఆర్టీసీ ఉచిత బస్సు సౌకర్యం కళ్లేదుటే కనపడుతుందని అన్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు గ్యారంటీగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తుందని ప్రజల సంక్షేమం కోరే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కేంద్రంలో అధికారంలోకి తేవాలన్న ఖమ్మం కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి రామ సహాయం రఘురాంరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు.బ్యాలెట్ లో మూడవ నెంబర్ హస్తం గుర్తుకే ఓటు వేయాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పోట్రూ శ్రీనివాసరావు,దొడ్డపునేని శ్రీనివాసరావు,పోట్రూ సత్యం, పోట్రు అర్జున్ రావు,బత్తుల రాము,జెట్టి ప్రహ్లాద్,నల్లగట్ల పుల్లయ్య, జోజి, తాళ్ల వెంకటి, బీరవల్లి రవి,నల్లగట్ల వసంతరావు,మునగ అప్పారావు కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు మంత్రి పొంగులేటి పరామర్శ



**ఖమ్మం మే 10 ప్రజా జ్యోతి:** ప్రమాదవశాత్తు మున్నేరు హైవే పిల్లర్ గుంతలో పడి మృతి చెందిన ముగ్గురు పిల్లల కుటుంబ సభ్యులను తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శుక్రవారం పరామర్శించారు. నగరంలోని రామ చంద్రయ్య నగర్ లో నివాసముంటున్న వారి ఇళ్లకు వెళ్లి మృతదేహాలకు నివాళులు అర్పించారు. ఘటన తనను తీవ్రంగా కలచి వేసిందని బాధపడ్డారు. బాధిత కుటుంబాన్ని ఆదుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.



# గాలితో దంచి కొట్టిన వాన...

**కూలిన 10 ఇండ్లు... లక్షల మేర ఆస్తి నష్టం...**

**సత్తుపల్లి మార్చి 10:(ప్రజా జ్యోతి) ఆర్సీ.** అసలే మే నెల... ఆ పైన మండుటెండలు.. ప్రజలు కనీసం బయటికి రాలేని పరిస్థితి... ఈ స్థితిలో శుక్రవారం మధ్యాహ్నం ఒక్కసారిగా గాలితో కూడిన వర్షం రావడంతో లక్షల మేరకు ఆస్తి నష్టం వాటిల్లిని సంఘటన మండల పరిధిలోని కొమ్ముగూడెం లో చోటుచేసుకుంది... అదొక మారుమూల ప్రాంతం...పూర్తి గిరిజన గ్రామం... అతివేగంగా గాలి తో కూడిన వర్షం రావడంతో రేకులతో కూడిన ఇల్లు ఒక్కసారిగా ఆ ప్రాంత వాసులు ఉక్కిరి బిక్కిరి అయ్యారు.. సోయం నాగరాజు రేకులు పూర్తిగా లేచిపోవడంతో 1.5 లక్షల ఆస్తి నష్టం వాటిని, అదేవిధంగా పొన్నూరు భద్రమ్మ ఇటీవల నిర్మించుకున్న రేకుల ఇంట్లో పూర్తిగా గాలిపోవడంతో లక్ష రూపాయల వరకు ఆస్తి నష్టం, స్వయం కిరణ్ కుమార్ పాయం సత్యం ముడియం రాజేశ్వరి పొన్నూరు భద్రమ్మ సోయం జయమ్మ స్వయం పద్మావతి వారి ఇండ్లకు కూడా రేకులతో నిర్మించడంతో పూర్తి కూలిపోయి వేలల్లో ఆస్తి నష్టం జరిగింది.. ఒక్కసారిగా గాలితో కూడా వర్షం రావడంతో ఏం చేయాలో అర్థం కాక ఇంటి ఆవరణలోనే బిక్కు బిక్కు మంటూ గడుపుతున్నారు...

**ప్రభుత్వం మా కుటుంబాల ఆదుకొని కాపాడాలని వేడుకుంటున్నారుపెనుబల్లి మండలంలో పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మట్టా దయానంద్.**

పెనుబల్లి, మే 10, (ప్రజాజ్యోతి): పెనుబల్లి మండల పరిధిలోని కొత్త కారయిగూడెం గ్రామంలో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మట్టా దయానంద్ మాట్లాడుతూ త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఖమ్మం కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి రామసహాయం రఘురామ్ రెడ్డి ని సత్తుపల్లి నియోజకవర్గం నుండి అత్యధిక మెజార్టీతో గెలిపించాలి, కాంగ్రెస్ పార్టీ తరుపున మనందరం కలిసి కట్టుగా గ్రామ నాయకులు, కార్యకర్తలు ఐక్యమత్యంగా పని చెయ్యాలి అని కోరారు. గెలిచిన 3 నెలల్లోనే కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం అన్ని పథకాలు ప్రవేశపెట్టింది. సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు నెరవేరుస్తుంది. గ్రామాల్లో అన్ని సమస్యలు పూర్తి స్థాయిలో జిల్లా మంత్రివర్యులు సహకారం తో పూర్తి చేసి అభివృద్ధి చేసి చూపిస్తాం. తెలంగాణ రాష్ట్రం లో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో, తరువాత జరగనున్న సర్పంచ్, ఎంపీటీసీ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ విజయ భేరి మోగించాలి అని కోరుకుంటున్న అని కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# కారేపల్లి లో ఘనంగా పివి రావు జయంతి వేడుకలు

**కారేపల్లి, మే10, ప్రజా జ్యోతి:** మాల మహానాడు వ్యవస్థాపక అధ్యక్షులు కీర్తిశేషులు పోతుల విశ్వేశ్వర రావు 75వ పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం సింగరేణి మండల మాల మహానాడు మండల అధ్యక్షుడు సోమందుల రాములు నాయకత్వంలో స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద పివి రావు జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా మాల మహానాడు నాయకులు తలారి చంద్రప్రకాష్ మాట్లాడుతూ పివి రావు ఆనాటి ప్రభుత్వాలు ఎస్సీ రిజర్వేషన్ అంటూ ఎస్సీలను విడదీసే ప్రయత్నం చేయడం జరిగింది. ఆ రిజర్వేషన్ను వద్దంటూ రిజర్వేషన్ పేర్లతో దళిత కుటుంబాలని విడతీయొద్దంటూ దళితులందరూ కలిసే ఉండాలి ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వారందరూ కలిసి ఉంటే రాజ్యాధికారం వస్తుందని రాజ్యాధికారాన్ని రాకుండా ఆనాటి ప్రభుత్వాలు కుట్ర చేయడం జరిగింది. కావున ఆ కుట్రని ఆనాడు గవర్నమెంట్ టీచర్ గా ఉన్న కీర్తిశేషులు పివి రావు మాల మహానాడు వ్యవస్థను స్థాపించి తన కుటుంబాన్ని సైతం జాతికి అంకితం చేసిన గొప్ప మహనీయుడు వారిని ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరు ఆయన



చేసిన పోరాటాన్ని మనం కూడా చేయాలంటూ చంద్ర ప్రకాష్ పేర్కొన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో మాల మహానాడు గ్రామ శాఖ నాయకులు కొక్కిలి యుగంధర్ , చెవుల శ్రీనివాసరావు, సోమందుల నాగరాజు, తోట మల్ల సాయి చెవుల చందు, సోమందుల వెంకటేశ్వర్లు, తడికమల్ల నరేష్, నంద నూరి సురేష్ ,తలారి అనీలు, చెవుల అనీలు, చెవుల చంద్రశేఖర్ ,సోమందుల రఘుబాబు, మైపా అనిల్, సోమందుల రఘుబాబు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి నీ ఓడించండి.

**కొండబోయిన నాగేశ్వరరావు.**



**కారేపల్లి, మే10, ప్రజ జ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని ఉసిరికాయలపల్లిలో ఎన్నికల ప్రచారంలో భాగంగా పెద్ద చెరువు వద్ద శుక్రవారం ఉపాధి కూలి లతో జిల్లా సిపిఎం నాయకులు కొండ బోయిన నాగేశ్వరరావు మాట్లాడుతూ 2004 పార్లమెంట్ ఎన్నికల్లో యూపీఏ ప్రభుత్వాన్ని మద్దతు తెలిపిన సిపిఎం ఉపాధి హామీ గ్యారెంటీ చట్టం, పోడు భూముల అటవీ హక్కు చట్టం సమాచార హక్కు చట్టం లాంటివి సాధించగా గత పది సంవత్సరాల నుండి అధికారంలో ఉన్న బిజెపి చట్టాలను సవరణ చేస్తూ ఉపాధిని కొల్లగొడుతుందని రాజ్యాంగాన్ని రద్దు పరుస్తాం అంటూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయాలని చూస్తుందని రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని చిత్తుగా ఓడించాలి, సిపిఎం, వామపక్షాలు బలపరిచిన ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి రామసాయం రఘురాం రెడ్డి గారిని గెలిపించుటకు ఈనెల 13న జరగనున్న ఎన్నికల్లో హస్తం గుర్తుపై ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. ఉపాధి కూలీలకు 200 పని దినాలు కొలతలతో సంబంధం లేకుండా రోజు కూలి 600 రూపాయలను సాధించుకోవాలని ఆయన కోరారు. ఇండియా కూటమిని అధికారంలోకి తీసుకురావటకు ఖమ్మం ఎంపీ అభ్యర్థిగా రఘురాం రెడ్డి గారిని తప్పక గెలిపించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉసిరికాయలపల్లి సర్పంచ్ బానోత్ బన్సీలాల్, సిపిఎం నాయకులు దాసరి మల్లయ్య, తేజావత్ చందర్, పచ్చిపాల నరసయ్య, దాసరి సైదులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు గద్దం వెంకటేశ్వర్లు, రాచ బంటి నాగేశ్వరరావు, బోడ బన్నీ, ఇస్లావత్ శంకర్, బోడ రవి తదితరులు పాల్గొన్నారు.

# వారి భరోసా తోనే కాంగ్రెస్కు సంపూర్ణ మద్దతు.

**కార్యకర్తల అభీష్టం శిరోధార్యం. టిడిపి కార్యకర్తల రక్షణే ప్రధాన ఎజెండా.**

**టిడిపి జిల్లా అధికార ప్రతినిధి మండేపూడి శ్రీనివాసరావు.**

**కారేపల్లి, మే 10, ప్రజా జ్యోతి:** తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వైరా శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ భరోసా తోనే టిడిపి కాంగ్రెస్ పార్టీకి పార్లమెంట్ ఎన్నికల్లో సంపూర్ణ మద్దతు అందజేస్తుందని జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మండేపూడి శ్రీనివాసరావు అన్నారు. సింగరేణి మండల కేంద్రం కారేపల్లి లో శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కార్యకర్తలను ఆపద సమయంలో బాసటగా నిలుస్తామని మంత్రి, ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు తెలిపారు. టిడిపి కార్యకర్తల మనోభావాలకి అనుగుణంగా కార్యకర్తల రక్షణ ప్రధాన ఎజెండాగా నేతల ఏకగ్రీవ తీర్మానాలతో పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి రామసాయం రఘురామరెడ్డికి మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు. ప్రధాన రాజకీయ శత్రువు అయిన టిఆర్ఎస్ పార్టీ నేత టిడిపి పార్టీని విమర్శిస్తున్నారని అన్నారు. రాష్ట్ర పార్టీ కార్యదర్శి రామనాథం నుంచి బిజెపికి మద్దతు ఇవ్వాలని ఎలాంటి ఆదేశాలు రాలేదని స్పష్టం చేశారు. ఖమ్మంలో పార్టీ అభ్యర్థికి మద్దతుగా 50వ డివిజన్లో నుండి వెయ్యి మంది కార్యకర్తలతో భారీ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సింగరేణి మండలం లో 20 టిడిపి గ్రామ శాఖలు అభిప్రాయాల కనుగుణంగానే మద్దతు నిర్ణయం తీసుకున్నామన్నారు. కమలాపురంలో శుక్రవారం సాయంకాలం మోటార్ బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాటి వెంకటేశ్వర్లు, చిన్ని శ్రీనివాసరావు, బొగ్గారపు ముఖర్జీ, గంగరబోయిన శ్రీనివాసరావు, దుగ్గండి కొండలరావు, మొక్కపాటి మోహన్రావు, నాగన్న, నాగేశ్వరరావు, కొత్త వెంకట్, తదితరులు పాల్గొన్నారు.



# దళితుల జీవిస్తున్నారంటే కాంగ్రెస్ రాజ్య ఫలమే...

- బిజెపికి దళితులు ఎందుకు ఓటెయ్యాలి...
- బిజెపి దళితులకు చేసింది ఏమిటి....
- దళితులందరూ కలిసి రఘురామిరెడ్డి కి మంచి మెజారిటీ తో గెలుపునిద్దాం.... ఎస్సీ జిల్లా సెల్ అధ్యక్షుడు బొందయ్య...



**సత్తుపల్లి మార్చి10: (ప్రజా జ్యోతి) ఆర్ .సి:** దళితులందరూ ఏకతాటిపై ఉండి పార్లమెంట్ అభ్యర్థిని రామసహాయం రఘురామిరెడ్డి నీ అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు బొందయ్య అన్నారు.. శుక్రవారం పట్టణంలోని ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి నివాసం ఏర్పాటు చేసిన నియోజకవర్గ దళిత సమావేశానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీకి మద్దతు ఇవ్వాలని మంద కృష్ణ మాదిగ చేసిన వ్యాఖ్యలను ఆయన ఖండించారు. బిజెపి దళితులకు చేసింది ఏమిటి అనేక రాష్ట్రాల్లో దళితులను చిత్రహింసలకు గురిచేసింది బిజెపి పాలన కాదా అని ఎద్దేవా వేశారు. మళ్లీ బిజెపి పాలన వస్తే రాజ్యాంగం పూర్తిగా రద్దు అవుతుందని, రిజర్వేషన్ ఎత్తేస్తారని, ప్రతి దళితుడు జీవిస్తున్నాడంటే కాంగ్రెస్ పార్టీ కారణం అన్నారు. దళితులకు గృహాలను పోడు భూములను ఫీజు రీ ఎంబర్స్మెంట్ లను అమలు చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. బిజెపి వల్ల ముందు ముందు ఎస్సీ ఎస్టీ బీసీలకు మనుగడ ఉండదని, దళితులంతా ఏకమై పార్లమెంట్ అభ్యర్థి అయిన రామ సహాయం రఘురామిరెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించి జిల్లా తరఫున గెలుపును అందించాలన్నారు. అనంతరం సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి మాట్లాడుతూ కాంగ్రెస్ పాలన తోనే అన్ని వర్గాలకు సముచిత న్యాయం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్,దళిత నాయకులు ఆనంద్ కరుణాకర్ వెంకటేశ్వరరావు శ్రీను శామ్యూల్ జక్కుల ప్రభాకర్ గాదె చెన్నరావు కమల్ పాషా తదితరులు వున్నారు.

## నమ్ముకున్న ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో టీఆర్ఎస్ పార్టీకి రాజీనామా.

**పార్లమెంట్ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి కి మా పూర్తి మద్దతు...**



**సత్తుపల్లి మార్చి 10: (ప్రజా జ్యోతి) ఆర్. సి :** వార్డ్ కౌన్సిలర్ లు గా తమపై నమ్మకం పెట్టుకున్న ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో శు క్రవారం పట్టణంలోని నాలుగో వార్డు 17వ వార్డు మట్టా ప్రసాద్, వేములపల్లి పుష్పలత టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజీనామా పత్రాన్ని జిల్లా అధ్యక్షుడు పంపించామని... స్థానిక ఎమ్మెల్యేతో కలిసి మమ్మల్ని నమ్ముకున్న ప్రజలకు సేవ చేయాలని ఉద్దేశంతోటి కాంగ్రెస్ పార్టీలోకి త్వరలో జాయిన్ అవుతామని.. పార్లమెంట్ అభ్యర్థిగా నిలబడింది రామసహాయం రఘురామారెడ్డికి గెలుపు కోసం మా పూర్తి మద్దతు ఇస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కొంగర రమేష్ మట్ట సత్యప్రసాద్ మిరియమ్ మధు కొండపల్లి క్రాంతి రెడ్డి పంతంగి వెంకటేశ్వరరావు మట్టా ప్రసాద్ యూత్ టిఆర్ఎస్ పార్టీ సభ్యత్వానికి రాజీనామాలు ముకుమ్మడిగా చేసినారు.

## ఇండియా కూటమి భాగస్వామి కాంగ్రెస్ అభ్యర్థి రఘురాం రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించండి.

**ఉపాధి హామీ కూలీలకు పిలుపునిచ్చిన సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు చలమాల విఠల్రావు**




**పెనుబల్లి, మే 10, (ప్రజాజ్యోతి):** పెనుబల్లి మండలంలో ఉపాధి హామీ కూలీల ప్రదేశంలో ఖమ్మం పార్లమెంటు అభ్యర్థి శ్రీ రఘురాం రెడ్డికి మద్దతుగా ప్రచార కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు చలమాల విఠల్రావు, సిపిఎం పార్టీ పెనుబల్లి మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు మాట్లాడుతూ పేద ప్రజలకోసం, పేద ప్రజలపక్షాన, కార్మికుల, వ్యవసాయ కార్మికుల, కూలీల పక్షాన ఎర్రజెండా నిలుస్తుందని అన్నారు. పెనుబల్లి మండలంలో భూ పోరాటాలు కూలి పోరాటాలు చేసిన చరిత్ర సీపీఎం పార్టీకి ఉన్నదని అన్నారు. యూపీఏ -1 ప్రభుత్వంలో ఉపాధి హామీ చట్టం, అటవీ హక్కులచట్టం, సమాచార హక్కు చట్టం, విద్యా హక్కుచట్టం లాంటి ముఖ్యమైన చట్టాలు పోరాడి సాధించామని, కానీ కేంద్రంలో అధికారంలో ఉన్నా బీజేపీ ప్రభుత్వం ఆ చట్టాలను నిర్వీర్యం చేస్తుందని విమర్శించారు. పది సంవత్సరాలు అధికారంలో ఉన్నా బీజేపీ ఆకలి నుండి ఆనందం వరకు ఆంక్షలు విధిస్తుందని అన్నారు. ఆవు మాంసం తింటున్నారని అక్లక్ ను చంపారని, చరిత్రను వక్రీకరిస్తున్నారనీ, ప్రశ్నించే వాళ్ళను జైల్లో పెడుతున్నారని చివరకు ఢిల్లీ, జార?ండ్ ముఖ్యమంత్రులను సైతం జైల్లో పెట్టి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుందని అన్నారు. రామ మందిరాన్ని చూపెట్టి ఓట్లు అడగడం ఎలా కరెక్టో ఆలోచించాలని పిలుపునిచ్చారు. మోడీ హయాంలో ఒక్క కొత్త ఆసుపత్రి అయినా కట్టారా అని ప్రశ్నించారు. పైగా ప్రభుత్వ రంగ సంస్థలైన ఇండియన్ ఎయిర్ లైన్స్, ఇండియన్ రైల్వేస్, దేశ నవరత్న కంపెనీలను అమ్ముతున్నారని, ఎల్ఐసి ని సైతం ప్రైవేట్ పరం చేస్తుందని దుయ్యబట్టారు. ఎర్రజెండా అధికారంలో ఉన్న కేరళలో అభివృద్ధి చేశామని, విద్యా అభివృద్ధి జరిగిందని అన్నారు. ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి రఘురాం రెడ్డి చేతి గుర్తు పైన మీ అమూల్యమైన ఓటు వేసి అఖండ మెజారిటీ తో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల నాయకులు గూగుల్ రాజారావు, కండ సత్యం, గుడిమెట్ల బాబు, తడికమళ్ళ చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.



## మాతృ సంస్థకు వెళుతున్న ఎంపీటీసీ తుమ్మూరి కృష్ణారెడ్డి...

**మొదట్నుంచి మాది కాంగ్రెస్ కుటుంబం...**

**మధ్యలో వచ్చాను మళ్లీ మా కుటుంబానికి వెళుతున్నాను...**

**సత్తుపల్లి మార్చి 10:(ప్రజా జ్యోతి) ఆర్ సి:** మాతృ సంస్థ మా కుటుంబం.. మధ్యలో టిఆర్ఎస్ లో జాయిన్ అయి ఎంపిటిసి గా గెలిచి మళ్ళీ మాతృ సంస్థ అయిన కాంగ్రెస్ పార్టీలో సేవలు చేసేందుకు నా పదవికి రాజీనామా చేస్తున్నానని కిష్టాపురం నారాయణపురం చెందిన తుమ్మూరి కృష్ణారెడ్డి శుక్రవారం టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి రాజీనామా లేఖను జిల్లా అధ్యక్షులు తాత మధుకు పంపించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ లో సేవ చేసేందుకు పార్టీ మారుతున్నానని నారాయణపురం కిస్టాపురం కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో పార్లమెంట్ అభ్యర్థిగా నిలబడిన రామసహాయం రఘురామరెడ్డిని కొత్తగూడెంలోకలిసి మా మద్దతు మీకేనని తెలిపినారు.

## ఖమ్మం పార్లమెంట్ నామా దే .ఖమ్మం జిల్లా ప్రజలు నామా తో నే.

జిల్లా బి ఆర్ ఎస్ మహిళ నాయకురాలు ఉబ్బలపల్లి నిరోషా.

**ఖమ్మం టౌన్ /మే 10/ ప్రజా జ్యోతి /:** ఖమ్మం బి ఆర్ ఎస్ 24వ డివిజన్ మహిళా నాయకురాలు నిరోషా ఆధ్వర్యంలో ఖమ్మం లో ఇంటి ఇంటి ప్రచారం నిర్వహించడం జరిగింది నీరోషా మాట్లాడు తు కెసిఆర్ పాలనలో అందరూ బాగున్నారు అన్ని సంక్షేమ పథకాలు పేదలకు ,రైతులు ,అందరికి అందినయ్ అందరికి మంచి చేసిన కెసిఆర్ కార్ గుర్తు కు ఓటు వేయాలని ఖమ్మం ఎంపీ అభ్యర్థి నామా ను భారీ మేజరిటీ తో గెలిపించాలని వారు కోరినారు. కెసిఆర్ ఆదేశాల మేరకు ఖమ్మం బి ఆర్ ఎస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి శ్రీ నామా కు మన అమూల్యమైన ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలని 24వ డివిజన్ బిఆర్ఎస్ నాయకూరలు నిరోషా ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ ముఖ్య నాయకులు మైనార్టీ నాయకులు మహిళా కార్యకర్తలు పాల్గొనడం జరిగింది. 24వ డివిజన్ ప్రజలందరూ కారు గుర్తుకు ఓటు వేస్తాం నామా ను గెలిపిస్తాం అని మాట ఇవ్వడం జరిగింది.



# నేటి నుంచి వైన్స్ బంద్...

**ఉల్లంఘిస్తే కఠిన చర్యలు ఎస్ఐ: కె. వెంకటేష్**



**పెనుబల్లి , మే 10, (ప్రజాజ్యోతి):** పెనుబల్లి మండలం వి.యం బంజర స్టేషన్ హౌస్ మాస్టర్ కె. వెంకటేష్ పెనుబల్లి మండల మద్యం దుకాణదారులకు హెచ్చరికలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో భాగంగా ఎన్నికల కమిషన్ తాజాగా కీలక ఆదేశాలను జారీ చేసిందని, మద్యం దుకాణాలను రెండు రోజులపాటు మూసివేయాలని సూచించింది మే 11వ తేదీ సాయంత్రం 6 గంటల నుండి 13వ తేదీ సాయంత్రం వరకు వైన్ షాపులు సివేయాలని నిర్ణయించిందని అన్నారు. మండలంలోని వైన్ షాపులు, బెల్ట్ షాపులు, రెస్టారెంట్లు, దాబాల యజమానులు ఎవరైనా సరే నిబంధనలను ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# రైతుబిడ్డ నామా ని పార్లమెంట్ కి పంపిద్దాం

(మొదటిపేజీ తరువాయి)

రూపాయలు,నిరుద్యోగులకు 15వేల రూపాయలు, ఆడపడుచులకు తులం బంగారం ఎక్కడని అన్నారు. పింఛన్ దారులను, మహిళలను మోసం చేసి ఐదు నెలలు బాకీబడ్డ కాంగ్రెస్ ను ఓట్లు అడగడానికి వచ్చే కాంగ్రెస్ నాయకులను నిలదీయాలని అన్నారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ అభివృద్ధి ప్రదాత కెసిఆర్ కు ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామ గెలుపు బహుమతి గా ఇవ్వాలని అన్నారు. వివిధ గ్రామాల నుంచి సండ్ర వెంకట వీరయ్య,నామ అభిమానులు భారీగా తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మండల బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పాలెపు రామారావు కల్లూరు జడ్పిటిసి కట్ట అజయ్ కుమార్ ఎంపీపీ బీరవల్లి రఘు రైతు సమన్వయ కమిటీ చైర్మన్ లక్కినేని రఘు టిఆర్ఎస్ పార్టీ యువత అధ్యక్షుడు పెడకంటిరామకృష్ణ,బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కొరకొప్పు ప్రసాద్,మాజీ జెడ్పిటిసి మేకల కృష్ణ చెన్నూరు సొసైటీ మాజీ అధ్యక్షులు కాటమనేని వెంకటేశ్వరరావు మాజీ సర్పంచులు కళ్యాణపు కొండలరావు పెదబోయిన నారాయణరావు,కుక్కా అంజన్ రావు,టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి రఘురామిరెడ్డి ని గెలిపించాలి అని ప్రచారం



**తల్లాడ, మే 10 ( ప్రజా జ్యోతి ):** ఖమ్మం పార్లమెంట్ నియోజక వర్గం తల్లాడ మండలం, వెంగన్నపేట గ్రామంలో సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానంద్ మరియు రాష్ట్ర నాయకులు మట్టా దయానంద్ ఆదేశాల మేరకు మల్లీడి కోటేశ్వరావు నాయకత్వంలో గత కొన్ని రోజులలో భాగంగా ఎక్కిరాల నాగేశ్వరావు ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. వెంగన్నపేట గ్రామ పంచాయితీలో గల వెంకటరాముడు తండా లో రామసహాయం రఘు రామారెడ్డి విజయన్ని కాంక్షిస్తూ కాంగ్రెస్ నాయకులు బోడా రాములు ఆధ్వర్యం లో హస్తం గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మా మద్దతు బిజెపికి పురోహిత సంఘం అధ్యక్షులు వీరభద్ర ప్రసాదు శర్మ

**ఖమ్మం మే 10 ప్రజా జ్యోతి.:** పట్టణంలోని రవి శ్రీనివాస ఫంక్షన్ హాల్ లో జిల్లా పురోహిత సంఘం అధ్యక్షులు మార్తి వీరభద్ర ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న ఖమ్మం పార్లమెంట్ భారతీయ జనతా పార్టీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు. ఈ సందర్భంగా వినోద్ రావు మాట్లాడుతూ అయిదు వందల సంవత్సరాల చిరకాల కోరికను నెరవేర్చిన మన ప్రియతమ నాయకుడు నరేంద్రమోదీని మళ్ళీ ప్రధానమంత్రిగా గెలిపించుకుంటేనే దేశం సుభిక్షంగా, రామ రాజ్యంగా ఉంటుందని అన్నారు. తనని ఆశీర్వధించి ఎంపీగా గెలిపిస్తే భద్రాచలం సీతారామచంద్ర స్వామి దేవాలయాన్ని కేంద్ర నిధులతో అభివృద్ధి చేసుకుందాం అని చెప్పారు. ఈ కార్యక్రమంలో సహాయక కార్యదర్శి అవదానుల కృష్ణ శర్మ, కోశాధికారి రంగా వజ్జుల దిలీప్ శర్మ,సహాయ కార్యదర్శి జిలిగుల సతీష్ శర్మ, తెలంగాణ రాష్ట్ర బ్రాహ్మణ సేవ సంఘం జిల్లా అధ్యక్షులు సూరవజ్జుల వాసు శర్మ,



కోశాధికారి మరింగంటి భార్గవ చార్యులు, ఖమ్మం జిల్లా వైదిక పురోహిత సంఘం అధ్యక్షులు తాటికొండల సీతారామ శాస్త్రి, కార్యదర్శి ఆమంచి సురేష్ శర్మ, రాష్ట్ర అర్చక దూప దీప నైవేద్యల కమిటీ ఉపాధ్యక్షులు అన్నావజ్జుల ప్రసాద్ శర్మ, ప్రముఖ వేద పండితులు వడ్లమాని సుబ్రమణ్య శర్మ తదితరులు పాల్గొన్నారు.

# స్వీప్ కార్యాచరణలో భాగంగా ఓటరు చైతన్యం కొరకు బైక్ ర్యాలీ



(మొదటిపేజీ తరువాయి)

విషయమై ప్రతి ఒక్కరిని చైతన్య పరచాలన్నారు. జిల్లాలో పోలింగ్ ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు జరుగుతుందన్నారు. ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం, జనాభాలో 140 కోట్లతో ప్రపంచంలోనే మొదటి స్థానంలో ఉన్న భారతదేశం అని అన్నారు. 96 కోట్ల ఓటర్లు ఉన్న భారతదేశంలో ఎన్నికలు ఎలా జరుగుతాయి అని ప్రపంచదేశాల చూపు మనపైనే ఉందన్నారు. ఎన్నికల్లో గెలిచిన వారు పాలకులుగా శాసనాలు చేస్తారని, ప్రతి ఒక్కరినీ ప్రభావితం చేస్తాయని, ఓటు వేయకుంటే మనం ప్రశ్నించే హక్కును కోల్పోతామని ఆయన తెలిపారు. ఖమ్మం జిల్లా చైతన్యవంతమైన జిల్లా అని, 5 సంవత్సరాలకు ఒకసారి వచ్చే ఓట్ల పండుగలో ప్రతిఒక్కరు తమ ఓటు వేయాలని ఆయన అన్నారు. పట్టణ ప్రాంతాల్లో ఓటింగ్ తక్కువగా జరుగుతున్నట్లు, దీనిని మేధావులు ఆలోచించాలని, దయచేసి ఓటుహక్కు ఉన్న వారు, తమ ఓటుహక్కు ఎక్కడ ఉంటే అక్కడ తప్పక వినియోగించుకోవాలని అన్నారు. ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీ 96 శాతం పూర్తి చేసినట్లు, ఓటరు స్లిప్పు తీసుకోనని వారు, తమ ఓటు పోలింగ్ కేంద్రంలో నమోదై ఉంటే చాలని, వెళ్లి ఓటు వేయవచని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు, అధికారులు, సిబ్బంది, యువత పాల్గొన్నారు.

# నామ విజయం కోసం ప్రతి బి ఆర్ ఎస్ కార్యకర్త సైనికుడిలా పనిచేయాలి

**కార్యకర్తల సమావేశంలో పాలేరు నియోజకవర్గ నాయకులు కొండబాల వెంకటేశ్వర్లు**

**తిరుమలాయపాలెం, మే 10, ప్రజా జ్యోతి :** ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు విజయం కోసం ప్రతి ఒక్క కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని శుక్రవారం తిరుమలాయపాలెం మండల కేంద్రంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాలేరు నియోజకవర్గ టిఆర్ఎస్ నాయకులు కొండబాల వెంకటేశ్వర్లు కార్యకర్తలకు పిలుపునిచ్చారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వంలో అభివృద్ధి పథంలో నడిచిన తెలంగాణ కాంగ్రెస్ పాలనలో హామీలే తప్ప ఆచరణ లేని తెలంగాణగా మారిపోయిందని, కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ ల పథకం అమలులో కాంగ్రెస్ పార్టీ అట్టర్ ఫ్లాప్ అయ్యిందని తెలంగాణ ప్రజలు గ్యారంటీలను నమ్మి కాంగ్రెస్ కు ఓటు వేసి మోసపోయామని చింతిస్తున్నారని ప్రజలపై చిత్తశుద్ధి ఉన్న పార్టీ టిఆర్ఎస్ మాత్రమేనని ఎన్నికలలో మాట తప్పిన కాంగ్రెస్ పార్టీకి ఓటుతో బుద్ధి చెప్పే విధంగా కార్యకర్తలు ప్రచారం నిర్వహించాలని, తిరుమలాయపాలెం మండల కేంద్ర అభివృద్ధిలో



భాగంగా రోడ్లను తీర్చిదిద్దిన ఘనత బి ఆర్ ఎస్ కే చెందుతుందని పార్లమెంటులో ప్రజల సమస్యలపై పోరాడడానికి నమ్మకమైన వ్యక్తి, సౌమ్యుడు టిఆర్ఎస్ అభ్యర్థి నామ గెలుపు కోసం ప్రతి ఒక్క కార్యకర్త సైనికుడిలా పోరాడి విజయ పదంలో నడిపించాలని, కాంగ్రెస్ వైఫల్యాన్ని, టిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధిని ప్రతి ఒక్క కార్యకర్త ప్రజలకు వివరించి టిఆర్ఎస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అని అన్నారు. ఈ కార్యక్రమములో చీమ భూపాల్, మండల లింగయ్య, మండల వీరయ్య, గడ్డం సాయి, అలేటి సాయి, అలేటీ రమేష్ , అలేటి మురళీ, జాల సందీప్, దొడ్డ గోపి, అల్లి రమేష్, ఉప్పల నారాయణ, గోళ్ళ సంజీవ్ రావు, సంపసాల ఉపేందర్, సయ్యద్ నాగుల్ మీరా, గొలుసు ఉమేష్, చిర్ర నగేష్ , టీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ మోడీ తోనే సాధ్యం

**తిరుమలాయపాలెం, మే 10, ప్రజా జ్యోతి :** భారతీయ జనతా పార్టీ ఖమ్మం లోక్ సభ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు గెలుపు కొరకు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యం లో శుక్రవారం ఖమ్మం సప్తపది ఫంక్షన్ హాల్ నిర్వహించే మాదిగల చైతన్య సదస్సు కార్యక్రమానికి తిరుమలాయపాలెం మండలం నుండి అత్యధిక సంఖ్యలో ఎమ్మార్పీఎస్ నాయకులు బిజెపి నాయకులు తరలి వెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తక్కెలపల్లి నరేంద్ర రావు, జిల్లా ఉపాధ్యక్షులు గూండా శ్రీనివాస్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి నల్లగట్టు శ్రీనివాస్, మండల పిఆర్ఓ ఇందూరి మహేష్, ఎమ్మార్పీఎస్ నాయకులు గుండెపంగు మహేష్, చింతిరాల నాగభూషణం, వంగూరి రామారావు, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ కృష్ణయ్య పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం ఖబర్దార్ బీసీ వ్యతిరేకుల్లారా





**10 ప్రజా జ్యోతి.** జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు మరియు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణన్న పై నిన్న జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోడేపల్లి కృష్ణమాచారి లు తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్ శ్రీకాళహస్తి నియోజకవర్గం ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఎంపీ ఆర్.కృష్ణయ్య పై దాడి చేయటం హేయమైన చర్య అని. ఆర్. కృష్ణయ్య పై దాడి యావత్ బీసీ సమాజంపై దాడిగా పరిగణిస్తున్నామని వారు అన్నారు. ఇలాంటి పిరికిపంద రాజకీయాలు ఎవరూ భయపడరని ప్రజాస్వామ్య దేశంలో మాట్లాడే ఎటువంటి స్వేచ్ఛని హరింపజేసే ఇటువంటి చర్యలు దురదృష్టకరమని అందుకే మతోన్మాద పార్టీ అయినా భారతీయ జనతా పార్టీని ఈ తెలుగు రెండు రాష్ట్రాల నుంచి తరిమికొట్టాలని వారు పిలుపునిచ్చారు. గత 5 దశాబ్దాలుగా బీసీలు చదువుకోవాలని, ఉద్యోగాలు చేయాలని అధికారంలో వాటా కోసం పోరాడి 12 వేలకు పైగా ఉద్యమాలు చేశారు . బీసీలు చదువుకోవడానికి రెండు రాష్ట్రాలలో 600 బీసీ హాస్టల్స్ను, 1500 ఎస్సీ, ఎస్టీ బీసీ మైనారిటీ గురుకులాలును ఏర్పాటు చేయించారు . అలాగే దేశంలో ఎక్కడా లేనివిధంగా ఫీజు రియంబర్స్మెంట్ స్కీం పెట్టించారని అధికారంలో వాటా పంచాయితీరాజ్ మున్సిపాలిటీ ఎన్నికలలో 34 శాతం రిజర్వేషన్లు పెట్టించారు . ఉన్నత విద్యావంతుడు నిత్యం ప్రతిరోజు బీసీ అభివృద్ధి కోసమే పోరాడుతుంటే ఓర్వలేక దాడి చేస్తారా అని అన్నారు . దాడుల నేపథ్యంలో ఆర్ కృష్ణన్నకు మరింత భద్రత ఏర్పాటు చేయాలని ఎలక్షన్ కమీషన్ ను డిమాండ్ చేశారు. దాడిని నిరసిస్తూ జిల్లా వ్యాప్తంగా నిరసన చేపట్టాలని అన్ని డివిజన్ మండల బీసీ నాయకులకు పిలుపునిచ్చారు. ఈ ఖండనకు జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లింగనబోయిన పుల్లారావు , మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు నలమాస సుగుణ, ఖమ్మం నగర అధ్యక్షులు గద్దె రామ్మోహన్, వెంకటరామయ్య, ప్రధాన కార్యదర్శి కేతనబోయి నాగేశ్వరరావు, తెలంగాణ విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బచ్చుల పద్మ చారి, జిల్లా నాయకులు మోడేపల్లి వెంకటాచారి, పులుసు అశోక్, రమేష్ తదితరులు మద్దతు తెలిపారని పేర్కొన్నారు.




## కారం చెడు,చుండూరు నరమేధాన్ని సృష్టించిన రక్తమే ఖమ్మం గడ్డపై పోటీ చేస్తుంది ఆ కమ్మ,రెడ్డిలను ఓడించండి

**ఖమ్మం మే 10 ప్రజా జ్యోతి:** మాల గుడపదెబ్బ రాష్ట్ర అధ్యక్షులు ధారా వెంకయ్య అధ్యక్షతన అంథోని సురేష్ దక్కులి విజయాన్ని కాంక్షిస్తూ మయూరి సెంటర్లోని ప్రెస్ క్లబ్ లో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బహుజన మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాంద్ర మల్లయ్య యాదవ్ గారు మాట్లాడుతూ బహుజన మహాసభ రాష్ట్ర కమిటీ బహుజన కమ్యూనిస్టు పార్టీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి ఆందోని సురేష్ దక్కులి గారికి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్న ము. ఖమ్మం జిల్లాలోని దళిత బహుజన కులాలు ఆంటోనీ సురేష్ గారి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేస్తున్నాం. కాంగ్రెస్ బిజెపి రెండు కూడా దళిత బహుజన జాతులను వంచించే పార్టీలేనని బిజెపికి ప్రత్యామ్నాయం కాంగ్రెస్ కాదు అని బహుజన రాజ్యమే ప్రత్యామ్ న్యాయం అన్నారు. బహుజన మహాసభ రాష్ట్ర నాయకులు నారా బోయిన వెంకట యాదవ్ గారు మాట్లాడుతూ బిజెపి ఈ ఎలక్షన్ క్యాంపెయిన్ గా శ్రీరాముని తీసుకువచ్చింది.. కానీ ఆ శ్రీరాముడే శంభుకున్ని చంపి ఆనాడే తన కుల ఆధిపత్యాన్ని చాటాడు అందుకే ఈ బీజేపీ మతోన్మాద పార్టీ దళిత బహుజన జాతులను ఏ స్థాయిలో ఉంచుతుందో ఇక్కడున్నటువంటి బహుజన సమాజం అర్థం చేసుకోవాలని బహుజన అభ్యర్థి అయినటువంటి ఆంటోని సురేష్ ని మీరు గెలిపించాలని కోరారు. బహుజన కమ్యూనిస్టు పార్టీ పార్లమెంట్ అభ్యర్థి ఆంటోనీ సురేష్ మాట్లాడుతూ నన్ను గెలిపించినట్లయితే ఈ జిల్లాలో పేదరికంని నిర్మూలిస్తానని ఇళ్ల స్థలం లేని ప్రతి కుటుంబానికి 100 గజాల స్థలం విచ్చేలా పార్లమెంట్లో నా గలాన్ని విప్పుతానని మీకు సేవకుడిగా ఉంటానని ఖమ్మం ప్రజానీకానికి విజ్ఞప్తి చేసి నాకు ఓటేయమని ప్రాధేయపడ్డాడు. బహుజన కమ్యూనిస్టు పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ ఖమ్మం ప్రాంతంలో రాజకీయ పార్టీ లేవని నీ కుల పార్టీలేనని అధికారంలో ఉంటే ఆ పార్టీలోకి ఆ కులం ట్రాన్స్ఫర్ అవుతూ 80% గా ఉన్నటువంటి దళిత బహుజన జాతులను మోసం చేయడమే కాక వారిని మరింత పేదరికాన్ని అనుభవించేలా చేసింది అందుకే ఈ కమ్మరెడ్లను రాజకీయ సమాధి చేసేందుకు ఆంతోని సురేష్ గారికి మీ అమూల్యమైన ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో దక్కులి సంఘ రాష్ట్ర నాయకులు కర్ని రామారావు మాట్లాడుతూ మమ్ముల్ని గుర్తించిన పార్టీకి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బహుజన మహాసభ నాయకులు కంబాలపల్లి శ్రీనివాస్, బొడిగె మల్లేష్, మారెళ్ళ దానిలు గారు తదిరులు పాల్గొన్నారు..

## రిజర్వేషన్లపై కాంగ్రెస్ వన్నీ అబద్ధాలు: మంద కృష్ణ మాదిగ

- **రద్దు ఉండదని మోడీ తెలిపారు**
- **మాదిగ బిడ్డల భవిష్యత్తు కోసం.. బిజెపిని గెలిపించాలి**
- **కేసీఆర్, రేవంత్ ఇద్దరూ మోసగాళ్లే**
- **మోడీ తోనే అభివృద్ధి-సామాజిక న్యాయం**
- **వినోద్ రావు గెలుపునకు పిలుపు**





**ఖమ్మం ప్రతినిధి మే 10 ప్రజా జ్యోతి :** ఇప్పటివరకు అనేక పార్టీలు మాదిగలను మోసం చేశాయని, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మాత్రమే మాదిగలకు అండగా నిలిచారని, మాదిగ బిడ్డల భవిష్యత్ కోసం భారతీయ జనతా పార్టీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావును గెలిపించాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ పిలుపునిచ్చారు. రిజర్వేషన్ల రద్దంటూ కాంగ్రెస్ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని నమ్మవద్దని చెప్పారు. మాజీ సీఎం కే చంద్రశేఖర్ రావు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇద్దరూ మోసగాళ్లేనని చెబుతూ వారిద్దరూ మాదిగల గురించి, తన గురించి గతంలో అన్న వీడియో క్లిప్స్ ను వినిపించారు. బీ ఆర్ ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులకు ఓటువేయవద్దని మాదిగలకు పిలుపునిచ్చారు. ఎస్సీ వర్గీకరణకు అండగా ఉన్న బీజేపీ కే మాదిగల మద్దతు తెలియజేస్తూ ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి అనుబంధ సంఘాల సంయుక్తంగా బీజేపీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు విజయాన్ని కాంక్షిస్తూ శుక్రవారం ఖమ్మం లో నిర్వహించిన భారీ సదస్సుకు హెలికాప్టర్ లో వచ్చిన అయన ముఖ్యఅతిథిగా హాజరై గంట పాటు ఉద్విగ్నంగా మాట్లాడారు. వడదెబ్బ కారణంగా జ్వరంతో ఉన్నప్పటికీ వినోద్ రావు మందకృష్ణ మాదిగకు హెలిప్యాడ్ లో ఘన స్వాగతం పలికి అయన సమక్షంలో జనసందోహాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. మంద కృష్ణ మాదిగ, వినోద్ రావు అనుకూల నినాదాలతో సభ ప్రాంగణం మార్మోగింది.కర్ణాటక, తమిళనాడు, ఏపీ, తెలంగాణ రాష్ట్రంలో బిజెపి కూటమి ఎన్నికల ప్రచారంలో పాల్గొనడం వల్ల ఖమ్మం రావడంలో ఆలస్యమైందని ఎలాగైనా ఖమ్మం రావాలని పట్టుబట్టి వచ్చినట్లు మంద కృష్ణ మాదిగ తెలిపారు. సోదర సమానుడైన బిజెపి ఎంపీ అభ్యర్థి వినోద్ రావు గెలిపించాల్సిన బాధ్యత మాదిగ సమాజం ఉందని అన్నారు. రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రతి మాదిగ బిడ్డ ఈసారి కమలం పువ్వు గుర్తుపై ఓటు వేయాలన్నారు. ఇతర పార్టీలకు ఓటు వేసినా మనకు మేలు జరగలేదన్నారు. మోడీ ని ప్రధాని చేయాలంటే ఖమ్మం అభ్యర్థి తాండ్ర వినోద రావు కూడా గెలవాలన్నారు. బిజెపి గెలుపు మాదిగల భవిష్యత్తుకు ఉపయోగపడుతుందన్నారు. ఆర్థికంగా, రాజకీయంగా జాతి బాగుపడాలంటే బిజెపికి ఓటు వేయాలన్నారు. మాదిగలకు గతంలో ఏదైనా మేలు జరిగిందంటే మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిపాలనలోనేనని వివరించారు. 30 ఏళ్ల నుంచి ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటం చేస్తున్నానని చెప్పారు. పార్లమెంట్ సభ్యుని ఎంపీ హోదా కంటే ఏబిసిడి వర్గీకరణ ముఖ్యమన్నారు. రాజ్యసభను కూడా తిరస్కరించాన న్నారు. కాంగ్రెస్ అగ్ర నేతలు సోనియా గాంధీ, మన్మోహన్ సింగ్, రాహుల్ గాంధీ వర్గీకరణ కోసం ఎటువంటి మేలు చేయలేదన్నారు. బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంత మోసగాడో ప్రస్తుత కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా అంతే మోసగాడని మండిపడ్డారు. పూటకొక రాజకీయం చేస్తారని తీవ్రంగా విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక వాగ్దానాలు చేశారని వాటిని అమలు చేయలేదని విమర్శించారు. దళిత సీఎం చేయలేదని, డిప్యూటీ సీఎం రాజయ్య ను బర్తరఫ్ చేశారని, దళితులకు భూ పంపిణీ చేయలేదన్నారు. వాటిని ప్రశ్నించినందుకు కక్ష కట్టి రెండుసార్లు జైల్లో పెట్టించారని మండిపడ్డారు. జైల్లో ఉన్న విషయాన్ని నాడు అసెంబ్లీలో బిజెపి ప్రస్తుత రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి అసెంబ్లీ లో మాట్లాడారని తెలిపారు. ఆ సమయంలో కెసిఆర్ అహంకారంతో మాట్లాడుతూ వందకు వంద శాతం కృష్ణ మాదిగను అణిచివేస్తామని మాట్లాడారని ఆ వాయిస్ ను కృష్ణ మాదిగ సభలో వినిపించారు. అంతేగాక కెసిఆర్ తన మంత్రివర్గంలో మాదిగలో ఒక్కరికి కూడా మంత్రి పదవి ఇవ్వలేదన్నారు. ప్రధాన మంత్రి మోడీ హయాంలో మాదిగ బిడ్డలైన చిత్రదుర్గ ఎంపీ నారాయణస్వామి నీ కేంద్ర మంత్రి చేశారని, తమిళనాడులో ఎమ్మెల్యే గా ఓడిపోయిన మురుగన్ ను కేంద్ర మంత్రి చేశారని వివరించారు. సీఎం రేవంత్ తన రాజకీయ ప్రస్థానంలో జడ్పిటిసి, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే , ఎంపీగా గెలిచేందుకు మాదిగలు ఎంతో సహకరించారని ఓ సదస్సులో ఆయనే స్వయంగా చెప్పారని చెప్పారని కృష్ణ మాదిగ సంబంధిత ఆడియో వాయిస్ ను సభలో వినిపించారు.



# కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యం

**బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లో చేరిన 16 కుటుంబాలు**

**బోనకల్, మే10, ప్రజా జ్యోతి:** మండల పరిధిలోని రాయన్నపేట గ్రామంలో బిఆర్ఎస్ పార్టీకి పార్లమెంట్ ఎన్నికల్లో గట్టి ఎదురుదెబ్బ తగ్గింది ఆ పార్టీ నుంచి కాంగ్రెస్ లోకి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సొసైటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరరావు, గ్రామ కాంగ్రెస్ శాఖ అధ్యక్షుడు పరుచూరి సునీల్ బాబు ఆధ్వర్యంలో 16 కుటుంబాలు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలో చేరిన వారికి నాయకులు కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.కాంగ్రెస్ పార్టీలోకి చేరిన వారిలో పరుచూరి రాధాకృష్ణ,బొమ్మినేని వెంకటేశ్వరరావు,తూము కొండల్ రావు,చింతకాయల వెంకటేశ్వర్లు రావట్ల సాయికుమార్,వల్లబోయిన కొండలరావు,వల్లబోయిన భూపతి,వల్లబోయిన వెంకన్న,గోనెల ధన మూర్త,వల్లబోయిన నరేష్,పోతూ రాజు నరసింహ,గోనెల గంగ,కాశబోయిన దుర్గ,పైడిపల్లి రవికుమార్,గోట్టం అవినాష్,కొత్తపల్లి సురేష్ ఉన్నారు.అనంతరం నూతనంగా పార్టీలోకి చేరిన వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే బడుగు బలహీన వర్గాలకు న్యాయం చేకూరుతుందని, పదేళ్ల బిఆర్ఎస్ మోసపూరిత హామీలను నమ్మి మోసపోయామని అన్నారు.మల్లు భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో నియోజక వర్గం అభివృద్ధిని ఆశిస్తూ పార్టీలోకి చేరడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ ఎస్ సి సెల్ అధ్యక్షుడు ప్రేమ్ కుమార్. గ్రామ కాంగ్రెస్ నాయకులు చావా నాగేశ్వరరావు, కొంగర పూర్ణ చందు,యూత్ కాంగ్రెస్ నాయకులు రాజు కుమార్,సతీష్ కార్యకర్తలు మొదలగువారు పాల్గొన్నారు.

# పార్లమెంట్ లో ప్రజా సమస్యలు వినిపించే గొంతుక నామ నాగేశ్వరరావు

**బోనకల్, మే 10, ప్రజా జ్యోతి:** ఖమ్మం పార్లమెంటు బీఆరెస్ పార్టీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు విజయాన్ని కాంక్షిస్తూ బోనకల్ గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు పలువురిని కలిసి నామకి అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని కోరారు.రాష్ట్ర సాధన కోసం పార్లమెంట్ లో బిల్లు పై తొలి సంతకం చేసిన గొప్ప నేత నామ అన్నారు.నామ నాగేశ్వరరావు ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలనీ అందుకు గ్రామ, బూత్ లెవెల్ నాయకులు కష్ట పడి పని చెసి భారీ మెజారిటీతో అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ బానోత్ కొండా, సొసైటీ ఛైర్మన్ చావా వెంకటేశ్వరరావు,గ్రామ శాఖ నాయకులు గుండెపనేని సుధాకర్,పార్టీ వివిధ హెూదాల్లో ఉన్న ప్రజాప్రతినిధులు పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు హాజరైనారు.



# ఇండియా కూటమి ఎంపీ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి ని భారీ మెజార్టీ తో గెలిపించండి

**తిరుమలాయపాలెం, మే 10, ప్రజా జ్యోతి :** ఇండియా కూటమి సిపిఎం బలపర్చిన కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను తెలిపారు శుక్రవారం పిండిప్రోలు, వెదుళ్ల చెరువు, రమణ తండా, కేశవాపురం, పాపాయిగూడెం, తెట్టెలపాడు, దమ్మాయిగూడెం, ఆయా గ్రామాల్లో జరిగిన జనరల్ బాడీ సమావేశాలలో ఆయన పాల్గొని మాట్లాడుతూ సిపిఎం బలపరిచిన ఇండియా కూటమి అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి కూసుమంచి మండలం స్థానికుడైనందున ఎంపీగా గెలిపిస్తే ఖమ్మం జిల్లాను పాలేరు నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి పాటుపడతాడని ప్రతి ఒక్క కార్యకర్త రఘురాం రెడ్డి శక్తివంచన లేకుండా కృషి చేయాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో తుళ్లూరు నాగేశ్వరరావు, వేగినాటి వెంకట్రావు, దొండేటి సుగుణమ్మ, ఖాన్ పార్టీ శ్రీదేవి, ఇప్పల పుష్పవతి, రేపాకుల వెంకన్న, సొంటి



వెంకటేశ్వర్లు, దొండేటి నిర్మల్ రావు, పప్పుల ఉపేందర్, రామనబోయిన రవి, దొడ్డ లింగస్వామి, వంగూరు వీరస్వామి, బోడ పట్ల సతీష్, పొట్ల వాసయ్య, కొలిచలం స్వామి, నేర్సుల వెంకటేశ్వర్లు, కొమ్ము వెంకన్న, పోలే బోయిన ముత్తయ్య, మద్దినేని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో మోడీ ఖమ్మంలో వినోద రావు జోడి విజయం ఖాయం

**వినోద రావు విజయంతో ఖమ్మం చరిత్ర తిరగరాయాలి**

**ప్రచారంలో బిజెపి నాయకులు నాగబాబు**

**బోనకల్ ,మే 10 ,ప్రజా జ్యోతి:** మండల పరిధిలోని పెద్ద బీరవల్లి గ్రామంలో ఖమ్మం పార్లమెంట్ బిజెపి ఎంపీ అభ్యర్థి వినోద రావు విజయాన్ని ఆకాంక్షిస్తూ బిజెపి పార్టీ గ్రామ నాయకులు యనమద్ది నాగబాబు ఇంటింటికి వెళ్లి ప్రచారం చేస్తూ వినోద రావుని ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థిగా భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా నాగబాబు మాట్లాడుతూ వినోద రావు విజయంతో ఖమ్మం చరిత్ర తిరగరాయాలని అన్నారు. దేశంలో మోడీ ఖమ్మంలో వినోద రావు జోడి విజయం పక్కా ఖాయం అంటూ తెలిపారు.



# రామ మందిరాన్ని మరలా కట్టాల్సి వస్తే ఈసారి ఇటుకలతో మాత్రం కట్టం

**ఖమ్మం ప్రతినిధి మే 10 ప్రజా జ్యోతి :** ఖమ్మం విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో జరిగిన పాత్రికేయుల సమావేశంలో ప్రధాన కార్యదర్శి బొడ్డు కృష్ణ మాట్లాడుతూ కొన్ని రాజకీయ పార్టీలు హిందూ ధర్మం పట్ల దేవుళ్ళ పట్ల అసభ్య పదజాలంతో మాట్లాడటం బాధాకరమన్నారు. కొందరు రాముడు మీ చిన్నాయన అని అడుగుతున్నారు, మరి సోనియమ్మ అంటున్నారు, సోనియా గాంధీ నీకు ఏమవుతుందని వారు ప్రశ్నించారు. అదేవిధంగా ఇంకొకరు మూడు గంటలు సమయం ఇస్తే మేము 30 కోట్ల మంది ఉన్నాము, మీ 100 కోట్ల మందిని ఏం చేస్తాము చేసి చూపిస్తాం అంటున్నారు. ఇది ప్రజలను విద్వేషంతో రెచ్చగొట్టడం కాదని ప్రశ్నించారు. ఇంకొకరు రామమందిరాన్ని మళ్లీ కూల్చివేస్తాము అంటున్నారు. అదే జరిగితే ఈసారి రామ మందిరాన్ని ఇటుకలతో మాత్రం కట్టం అని హెచ్చరించారు. కొందరు రాజకీయ దుర్దేశంతో రాముడి అక్షింతలు పంచిన రాజకీయం చేస్తున్నారన్నారు. మరి భద్రాచల రామునికి సంప్రదాయం ప్రకారం ముఖ్యమంత్రి తలంబ్రాలు తీసుకెళ్లాలి కాంగ్రెస్ 50 సంవత్సరాలు పరిపాలించింది. ఈ మాత్రం వారికి తెలియదా ఇది కూడా రాజకీయమేనా అని ప్రశ్నించారు. రాజీవ్ గాంధీ ఆధ్వర్యంలో రామ మందిరం లో శిలస్థాపన జరిగింది. పీవీ నరసింహారావు ఆధ్వర్యంలో రామ మందిర నిర్మాణం పై కమిటీ వేశారు. ఇప్పుడు మోడీ ఆధ్వర్యంలో నిర్మాణం జరిగింది. ఇందులో రాజకీయం ఎక్కడ ఉంది అని ప్రశ్నించారు.

# ఆర్ఆర్ఆర్ విజయాన్ని కాంక్షిస్తూ ఖమ్మంలో బైక్ ర్యాలీ

**ఖమ్మం మే 10 ప్రజా జ్యోతి :** సీపీఐ, సీపీఎం, టీజేఎస్, టీడీపీ పార్టీలు బలపరిచిన ఖమ్మం పార్లమెంటు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ ఖమ్మం నగరంలో ఈనెల 11వ తేదీన శనివారం ఉదయం 10.00 గంటల నుంచి బైక్ ర్యాలీ జరగనుంది. ఈమేరకు టూర్ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ తుంబూరు దయాకర్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, తుమ్మల నాగేశ్వరావు, డీసీసీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, నగర అధ్యక్షులు జావేద్ పాల్గొననున్న ఈ ర్యాలీ స్థానిక ఎస్ఆర్ అండ్ బిజిఎన్ఆర్ కళాశాల నుంచి ఇల్లందు క్రాస్ రోడ్, వీఆర్ కే సిల్క్స్, మమతా రోడ్, చెరువు బజార్, చర్చికాంపౌండ్, శ్రీనివాస నగర్, గ్రెయిన్ మార్కెట్, పీఎస్ఆర్ రోడ్, కాల్వొడ్డు, మయూరి సెంటర్, బస్ డిపో, రాపర్తినగర్ నుంచి ఎన్టీఆర్ సర్కిల్ వరకు ర్యాలీ జరుగుతుందని పేర్కొన్నారు. కావున కాంగ్రెస్ పార్టీ నాయకులు, సీపీఐ, సీపీఎం, టీజేఎస్, టీడీపీ పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరు కావాలని దయాకర్ రెడ్డి కోరారు.

